# నేటి ప్రస్థానం
తెలుగు దిన పత్రిక
APTEL/2013/54506



రిపోర్టర్స్ కావలెను
నిజాలు నిర్భయంగా రాసే సత్తా ఉండి.. ఎలాంటి భయం.. పక్షపాతం అన్నది లేకుండా ఉన్నది ఉన్నట్లు రాయగలిగే రిపోర్టర్లు కావలెను. మీలో ఈ సత్తా ఉంటే కింది నెంబర్లకు రెజ్యూమే పంపండి.
95150 34555
84979 20544



ఎడిటర్: ఐతగోని రాఘవేంద్ర | సోమవారం, 14 ఏప్రిల్ 2025 | సంపుటి: 12 | సంచిక: 32 | పేజీలు: 4 | వెల:10/-


ఇటీవలి కాలంలో రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. గతంలో పోలిస్తే తెలంగాణలో రోడ్డు ప్రమాదాలు దారుణంగా పెరిగాయి. ప్రతి రోజు సగటున 70 ప్రమాదాలు జరుగుతుండగా కనీసం 20 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. దేశంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న తొలి పది రాష్ట్రాల్లో తెలంగాణ కూడా ఒకటి. రాష్ట్ర రవాణా శాఖ వెల్లడించిన గణాంకాల ప్రకారం.. 2024లో రాష్ట్రంలో దాదాపు 26 వేల రోడ్డు ప్రమాదాలు జరిగాయి. 7,773 మంది ప్రాణాలు కోల్పోయారు. కనీసం 20 వేల మంది గాయపడ్డారు. వీరిలో కాళ్లు, చేతులు కోల్పోయి జీవితాంతం నరకం అనుభవిస్తున్న వారు ఎందరో!



# రోడ్ టెర్రర్!

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ప్రమాదాలకు మాత్రం అడ్డుకట్ట పడటం లేదు. మద్యం తాగి కొందరు, నిర్లక్ష్యం వల్ల మరికొందరు, అతి వేగం వల్ల ఇంకొందరు రోడ్డు ప్రమాదాల బారినపడి విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. కన్నవారికి కన్నీళ్లు మిగులుస్తున్నారు. రహదారి భద్రతపై వాహనదారుల్లో సరైన అవగాహన లేకపోవడం, ర్యాష్ డ్రైవింగ్, రోడ్డు ఇంజినీరింగ్‌లో లోపాలు మరికొందరిని బలితీసుకుంటున్నాయి. రోడ్డు భద్రతపై రవాణాశాఖ ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ ఫలితం లేకుండా పోతోంది.

### మానవ తప్పిదాలే అసలు కారణం..

హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్టులు ధరించకపోవడం ప్రమాదాలను మరింతగా పెంచుతాయి. గత మూడేళ్లలో నమోదైన రోడ్డు ప్రమాదాల్లో 80 శాతం మానవ తప్పిదాల వల్లనే జరిగినట్టు గణాంకాలు చెబుతున్నాయి. మొబైల్ ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపడం, ఓవర్ స్పీడ్, మద్యం తాగి స్టీరింగ్ పట్టడం, విశ్రాంతి లేకుండా అదే పనిగా వాహనాలు నడపడం వంటి కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు అధికంగా

- ఏటా పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు
- దేశంలోని తొలి 10 రాష్ట్రాల్లో తెలంగాణ
- రాష్ట్రంలో రోజుకు సగటున 70 ప్రమాదాలు
- కనీసం 20 మంది మృత్యువాత
- కాళ్లు, చేతులు పోగొట్టుకుంటున్న వారు మరెందరో
- మానవ తప్పిదాలే ప్రమాదాలకు అసలు కారణం
- ప్రాణాలను చిదిమేస్తున్న అతివేగం

వివరాలు 2వ పేజీలో





## ఆర్టీసీ బస్సులో తాగుబోతు వీరంగం

### చితకబాదిన మహిళలు

నేటి ప్రస్థానం, రాజన్న సిరిసిల్ల జిల్లా: ఆర్టీసీ బస్సులో ఓ తాగుబోతు వీరంగం సృష్టించాడు. బస్సులో ఉన్న అమ్మాయిలతో అసభ్యంగా ప్రవర్తిస్తూ వారిపై దాడికి యత్నించాడు. దాంతో ఆ యువతులంతా కలిసి సదరు తాగుబోతుకు దేహశుద్ధి చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిందీ ఘటన. వివరాల్లోకి వెళితే.. సిద్దిపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులో ఓ తాగుబోతు యువతులతో అసభ్యంగా ప్రవర్తించాడు. వేములవాడ నుంచి సిద్దిపేటకు వెళుతున్న ఆర్టీసీ బస్సు.. సిరిసిల్ల కలెక్టరేట్ వద్ద ఆగిన సమయంలో మద్యం తాగి బస్సులో ఎక్కాడు. తంగళ్లపల్లి మండలం సారంపల్లి మీదుగా బస్సు వెళుతున్న సమయంలో యువతులతో అసభ్యంగా ప్రవర్తించడం ప్రారంభించాడు. దీంతో ఎందుకిలా చేస్తున్నావంటూ ఆ తాగుబోతును ప్రశ్నించారు. దీంతో ఆ తాగుబోతు అమ్మాయిలపై దాడికి దిగాడు. కాలితో తన్నుతూ జుట్టు లాగుతూ వీరంగం సృష్టించాడు. దీంతో యువతులు కూడా ఎదురుతిరిగి అతడ్ని అడ్డుకుని దేహశుద్ధి చేశారు. గమనించిన బస్సు డ్రైవర్.. బస్సు ఆపి, అతడ్ని నేరేళ్ల గ్రామంలో దింపివేశాడు. బస్సు దిగిన తర్వాత కూడా సదరు తాగుబోతు దూషించడంతో యువతులు మరోసారి అతడ్ని చితకబాదారు. ఓ అమ్మాయి కర్రతో అతడ్ని చితకబాదింది. ఈ క్రమంలో అక్కడే ఉన్న ఓ వ్యక్తి తాగుబోతును అక్కడ్నుంచి పంపివేశాడు. ఈ ఘటనను బస్సులోని వారు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. దీంతో ఆ వీడియో వైరల్‌గా మారింది.



# నేను ఎవర్ని అడుక్కోను..

- మంత్రి పదవి నాకు కిరీటం కాదు.. అదో బాధ్యత
- కమిట్మెంట్ ఉన్న వ్యక్తులే మంత్రి పదవులకు అర్హులు
- మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి
- చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారోత్సవంలో ఆసక్తికర వ్యాఖ్యలు

4

నాకు మంత్రి పదవి అలంకారం కాదు..ఎన్నికల అప్పుడు మంత్రి పదవి ఇస్తానని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఆ తర్వాత భువనగిరి ఎంపీ సీటు గెలిపిస్తే మంత్రి చేస్తామని మరోసారి హామీ ఇచ్చారు. మంత్రి పదవి ఇస్తే తాను బాధ్యతగా వ్యవరిస్తా. ప్రతిసారీ మంత్రి పదవి కావాలని అడగడం బాధేస్తుందన్నారు. నా మంత్రి పదవి విషయంలో కొందరు దుర్మార్గులు జానారెడ్డి లాంటి వారు ధృతరాష్ట్ర పాత్ర పోషిస్తున్నారు. – కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## మద్యం మత్తులో కేకే మనవడు వీరంగం

నేటి ప్రస్థానం, హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, కే కేశవరావు మనవడు ధ్రువ్ విప్లవ్ మద్యం మత్తులో హల్‌చల్ చేశాడు. ఆదివారం మధ్యాహ్నం మద్యం తాగి ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ట్రాలీ ఆటోను ఢీకొట్టి అలాగే దూసుకెళ్లాడు. వెంటనే అప్రమత్తమైన బంజారాహిల్స్ పోలీసులు ధ్రువ్ కారును ఛేదించి, ఆయనను అదుపులోకి తీసుకున్నారు. బ్రీత్ అనలైజర్ పరీక్ష నిర్వహించారు. ఇందులో ఆయనకు 150కిపైగా పాయింట్లు రావడంతో కారును సీజ్ చేశారు.

## రజతోత్సవ సభకు గ్రీన్ సిగ్నల్!


హైదరాబాద్, నేటి ప్రస్థానం: బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పోలీసుల అనుమతి లభించింది. బీఆర్ఎస్ ఆవిర్భవాన్ని పురస్కరించుకొని ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో పార్టీ అధిష్ఠానం రజతోత్సవ సభను నిర్వహిస్తున్న విషయం విదితమే. అయితే ఈ సభ నిర్వహణకు శనివారం సాయంత్రం వరంగల్ జిల్లా సీపీ ఆదేశాల మేరకు కాజీపేట రూరల్ ఏసీపీ అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, వినయ్ భాస్కర్, ఒడితల సతీశ్‌కుమార్ పోలీసుల నుంచి అనుమతి పత్రాలను అందుకున్నారు. అయితే సభ నిర్వహణ కోసం పోలీసులు అనుమతి ఇవ్వడంతో హైకోర్టులో వేసిన కేసును బీఆర్ఎస్ ఉపసంహరించుకుంది.




కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని చౌటుప్పల్ మండల కేంద్రంలో ఆదివారం నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నేతలు

## ఆత్మగౌరవ నినాదం

# అంబేద్కర్




దేశంలో అనాదిగా పాతుకుపోయిన కుల వ్యవస్థ, అంటరానితనం, అస్పృశ్యత అనే అనాగరిక శిక్షలు బడుగు, బలహీన వర్గాలను దీనస్థితికి దిగజార్చాయి. ఇలాంటి సమాజంలో పుట్టిన ఓ ధృవతార డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. 1891 ఏప్రిల్ 14న మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలోని అంబేవాడలో జన్మించారు. అంటరాని 'మహర్ కులం'లో పుట్టి బాల్యంలో అనేక అవమానాలు ఎదుర్కొన్నారు. బరోడా మహారాజు ఆర్థిక సహాయంతో విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించారు. అనంతరం భారతదేశానికి తిరిగి వచ్చి ఆయన ఆస్థానంలోనే ఉద్యోగంలో చేరారు. ఆఫీసులో నౌకర్లు అస్పృశ్యుడిగా చూడడం పెద్ద అవమానంగా భావించారు. దీంతో సామాజిక వివక్షపై పోరాడాలని సంకల్పించారు. దళితులకు మంచినీటి కోసం మహారాష్ట్రలోని నాసిక్‌లో చేసిన 'మహాద్ చెరువు' పోరాటం అందరి దృష్టిని ఆకర్షించింది. దేశంలో ఇది మొదటి మానవ హక్కుల ఉద్యమం.

ఆలయాల ప్రవేశాలు, పాఠశాలలో చదువు, తాగునీరు, బడుగు, బలహీన వర్గాలకు అందాలని అంబేద్కర్ పట్టుబట్టారు. 1927లో సైమన్ కమిషన్ ముందు దళిత జాతి సమస్యలను మొట్టమొదటిసారిగా నివేదిం చారు. 'అఖిల భారత దిగువ కులాల సమాఖ్య'ను స్థాపించి వారి ఉన్నతి కోసం పోరాడారు. తిలక్ అంటరానివాడిగా పుట్టి ఉంటే 'స్వరాజ్యం నా జన్మ హక్కు' అనే వాడు కాదని, 'అస్పృశ్యత నివారణ నా జన్మ హక్కు'ని నినాదించేవాడని 'బహిష్కృత భారతి' అనే పత్రికలో అంబేద్కర్ రాశారు. 1924 లో సమానత్వ సాధన కోసం 'సమతా సైనిక్ దళ్' అనే సంస్థను ఏర్పాటు చేశారు. 'మూక్ నాయక్' అనే పత్రికను నడిపి 'దేశ మూల వాసుల చరిత్ర'ను వెలికి తీశారు. భారత రాజ్యాంగ రచన కమిటీకి అధ్యక్షత వహించి, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను అందులో చేర్చి 'భారత రాజ్యాంగ పిత' గా వెలుగొందారు. పీడనకు గురైన వర్గాలకు రిజర్వేషన్స్ కల్పించారు. స్వాతంత్ర్యానంతరం నెహ్రూ మంత్రివర్గంలో న్యాయశాఖ మంత్రిగా స్త్రీల ఆస్తి హక్కు కోసం పోరాడారు.

**అంబేద్కర్ ఆశయం దిశగా...**

నేడు ప్రతి వ్యక్తికి అమ్మ జన్మనిస్తే... అంబేద్కర్ రాసిన రాజ్యాంగం జీవితాన్ని ప్రసాదిస్తోంది. సామాజిక, ఆర్థిక, రాజకీయ అంతరాలపై లక్ష పేజీల సాహిత్యాన్ని మనకు అందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి అంబేద్కర్. సామాజిక ఆసమానతలపై అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమకారుడు. అందుకే ఐక్యరాజ్య సమితి అంబేద్కర్‌ను ప్రపంచ మేధావులలో ఒకరిగా గుర్తించింది. ఆయన జయంతిని 'ప్రపంచ విజ్ఞాన దినోత్సవం'గా ప్రకటించింది. కానీ, ఇప్పటికీ ఆయనను దళిత నాయకుడుగా సమాజం కీర్తించడం బాధాకరం. నేడు మనమంతా రాజ్యాంగం కల్పించిన హక్కులతో విలాస జీవితాలు అనుభవిస్తున్నాం తప్ప, ఆయన ఉద్యమ రథాన్ని ముందుకు తీసుకెళ్లడంలో విఫలమవుతున్నాం. ఇటీవల ధర్మ సమాజ్ పార్టీ అధినేత డాక్టర్ విశారదన్ మహారాజు చొరవతో సామాజిక న్యాయం కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీల హక్కులు, రాజ్యాధికార సాధన జేఏసీ ఏర్పడింది. ఇది తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలను ఏకం చేస్తూ అంబేద్కర్, పూలే, కాన్షీరాం పోరాటాల కొనసాగింపుగా తమ రాజ్యం కోసం ముందుకుసాగనుంది. జేఏసీ ఆధ్వర్యంలో విశారదన్ లక్ష కిలోమీటర్ల రథయాత్ర కూడా అంబేద్కర్ జయంతి రోజు 14వ తేదీన అదిలాబాద్ నుంచి ప్రారంభం కాబోతుంది. ఈ యాత్ర బీసీ, ఎస్సీ ,ఎస్టీల జైత్రయాత్రగా కదలనుంది. ఈ చారిత్రాత్మక యాత్రకు విముక్తి కోరుకునే ప్రతి ఒక్కరు మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉంది.



సంపతి రమేష్ మహారాజ్, సామాజిక విశ్లేషకులు 7989579428

# రోడ్ టెర్రర్!

(.. మొదటి పేజీ తరువాయి)

జరుగుతున్నాయి. అలాగే, వాహనాల లోడ్ కూడా ప్రమాదాలకు మరో కారణం. ఈ నేపథ్యంలో వాహనదారుల్లో అవగాహన కల్పించేందుకు రవాణా శాఖ '4ఈస్'.. (ఎడ్యుకేషన్, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఇంజినీరింగ్, ఎమర్జెన్సీ కేర్)పై దృష్టి సారించింది. అలాగే, రహదారులపై బ్లాక్‌స్పాట్స్‌ను గుర్తించేందుకు చర్యలు చేపట్టింది.

**అడ్డుకట్ట వేసేదెలా?**

పెరిగిపోతున్న రోడ్డు ప్రమాదాలకు అడ్డకట్ట వేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా పెద్దగా ఫలితం మాత్రం ఉండటం లేదు. మరిన్ని కఠిన చర్యలు అమలు చేయడం ద్వారా ప్రమాదాలను నియంత్రించవచ్చు. రెడ్ సిగ్నల్ జంప్ చేయడం, అతివేగం వంటి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలి. సురక్షిత డ్రైవింగ్‌పై అవగాహన కార్యక్రమాలు విరివిగా నిర్వహించాలి. డ్రైవర్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం, డ్రంకెన్ డ్రైవ్‌లపై అవగాహన కల్పించడం, దొరికితే ఉక్కుపాదం మోపడం వంటివి చేయాలి. అలాగే, రహదారి డిజైనింగ్, లైటింగ్, సైన్ బోర్డులను మెరుగుపరచాలి. సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వినియోగించుకోవాలి. సీసీటీవీ, స్పీడ్ కెమెరాలు, ట్రాఫిక్ మానిటరింగ్ సిస్టమ్స్ వంటివి ఏర్పాటు చేయాలి. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించడం అన్నింటికంటే ముఖ్యం. స్కూళ్లు, కళాశాలల్లో తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. అలాగే, ట్రాఫిక్ లైట్లు, రోడ్డు మార్గదర్శకాలు, ట్రాఫిక్ నియంత్రణ, డ్రంకన్ డ్రైవ్ తనిఖీల ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చు.

**అతి తీవ్రమైన సమస్య..**

భారతదేశంలో రోడ్డు ప్రమాదాలు తీవ్రమైన సమస్యగా కొనసాగుతున్నాయి. 2022 సంవత్సరానికి సంబంధించి రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. ఆ ఏడాది మొత్తం 4,61,312 రోడ్డు ప్రమాదాలు సంభవిస్తే, 1,68,491 మంది ప్రాణాలు కోల్పోయారు. 4,43,366 మంది తీవ్రంగా గాయపడ్డారు. అంతకుముందు ఏడాది (2021)తో పోలిస్తే ప్రమాదాల్లో 11.9 శాతం, మరణాల్లో 9.4 శాతం గాయాల్లో 15.3 శాతం పెరగడం గమనార్హం. 2022లో జరిగిన ప్రమాదాల్లో 71.2 శాతం మరణాలకు అతివేగమే కారణం. రాంగ్‌సైడ్ డ్రైవింగ్ వల్ల 5.4 శాతం మరణాలు సంభవించాయి. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల 10,000 ప్రమాదాలు జరిగితే, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వల్ల 50,029 మంది ప్రాణాలు కోల్పోయారు. అలాగే, సీటు బెల్టు పెట్టుకోకపోవడం వల్ల 16,715 ప్రమాదాలు సంభవించాయి. ఇక, రోడ్డు ప్రమాద మృతుల్లో 50 శాతానికి పైగా 18 నుంచి 35 ఏళ్ల వయసున్న వారే. అంటే వీరు ఇంటికి పెద్దదిక్కుగానో, చదువుకుంటూనో, ఉద్యోగాలు చేస్తూనే ఉంటారు. వీరి మరణం ఆయా కుటుంబాలను రోడ్డున పడేస్తోంది. మరణాల్లో 44 శాతం వాటా ద్విచక్ర వాహనదారులదే.




ఖమ్మం చేరిన తెలంగాణ ఉద్యమ కారుల చైతన్య రథయాత్రకు స్వాగతం పలుకుతున్న స్థానిక తెలంగాణ ఉద్యమ కారులు

## తెలంగాణ ఉద్యమకారుల

# చైతన్య యాత్ర విజయవంతం

నేటి ప్రస్థానం, హైదరాబాద్: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టీయూఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు ఏప్రిల్ 21న సికింద్రాబాద్‌లోని సీతాఫల్‌మండి ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ప్లీనరీ సమావేశం జరగనుంది. ఈ సమావేశాన్ని విజయవంతం చెయ్యాలని కోరుతూ తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించిన 'తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్ర' ఆదివారం మధ్యాహ్నం 1.30 గంటలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా అమరవీరుల స్థూపం వద్దకు చేరుకుంది. అక్కడ పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. అంతకు ముందు మహిళా ఉద్యమ కారులు పెద్దఎత్తున బతుకమ్మలతో స్వాగతం పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలో భాగంగా 250 గజాల స్థలాన్ని, రూ. 25 వేల పెన్షన్, ఇల్లు కట్టుకోవడానికి 10 లక్షల రూపాయలు వెంటనే ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్, రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవీ కృష్ణారావు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య డిమాండ్ చేశారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న తొలిదశ, మలిదశ ఉద్యమకారులు, శ్రేయోభిలాషులందరూ పెద్దఎత్తున సీతాఫల్‌మండి ఫంక్షన్‌హాల్‌లో జరిగే ప్లీనరీకి హాజరై విజయవంతం చేయాలనికోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలంగాణ ఉద్యమకారులు పగడాల నరేందర్, పెళ్లూరి విజయ్ కుమార్, బచ్చల పద్మాచారి, జడల వెంకటేశ్వరావు, రవిచంద్ర చౌహాన్, లింగంబోయిన సతీశ్, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు చెరుకుపల్లి నాగేశ్వరావు, తెలంగాణ జన సమితి ఖమ్మం జిల్లా ముఖ్య కార్యదర్శి భట్టు రాజేందర్ నాయక్, వద్దెబోయిన వరలక్ష్మి, రాచబోయిన ఉమాయాదవ్, షేక్ అబ్బాస్, ఎస్.డి.బురాన్, ఆసిఫ్, బాలిన భాస్కరరెడ్డి, గొట్టెపర్తి శ్రీనివాస్, గాలి రాముగౌడ్, యాకుబ్, దొడ్డ శ్రీనివాస్‌రెడ్డి, అడపా ప్రవీణ్ కుమార్, వెంకటప్పయ్య, సజ్జ రామకృష్ణ, కొరివి ధనలక్ష్మి, మేరీ, విక్టోరియా, కామని అనంతలక్ష్మి, స్వరూప, ధనలక్ష్మి, జయ, పద్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**– ఎమ్మెల్యే రాంచందర్ నాయక్**

నేటి ప్రస్థానం,మహబూబాబాద్: దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచందర్ నాయక్ మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్ తెలిపారు. నరసింహుల పేట మండలంలో పలు గ్రామాలలో నూతంగా ఏర్పాటు చేసిన ధాన్యపు కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రానికి వస్తున్న రైతులకు సకల సౌకర్యాలు కల్పించాలని సూచించారు. రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## స.హ.కమిషన్‌లో
# సభ్యులను నియమించాలి

**-మండల పరశురాములు**

నేటి ప్రస్థానం, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ ప్రస్తుతం తీవ్రమైన సమస్యను ఎదుర్కొంటోందని, వేల సంఖ్యలో ఆర్జీలు, ఫిర్యాదులు కమిషన్ ముందున్నాయని సామాజికవేత్త, జాతీయ యువజన అవార్డు గ్రహీత మండల పరశురాములు తెలిపారు. సమాచార హక్కు చట్టం%-%2005 ప్రకారం ప్రజలు సమాచారాన్ని కోరుకునే హక్కును కలిగి ఉన్నారని, ఆ సమాచారాన్ని అందించాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగానికి ఉందని పేర్కొన్నారు. అయితే కమిషన్‌లో సభ్యుల కొరత కారణంగా కేసుల పరిష్కారం తరచూ ఆలస్యం అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ప్రజల హక్కుల పరిరక్షణ కోసం సమాచార హక్కు చట్టం సక్రమంగా అమలయ్యేలా చూడటం కోసం, సమాచార హక్కు కమిషన్‌ను పూర్తి స్థాయిలో 10 మంది సభ్యులతో ఏర్పాటు చేయాలని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కోరారు. సభ్యుల నియామకం వల్ల కేసుల పరిశీలన వేగవంతం అవుతుందన్నారు. ప్రజలకు సమయానుకూలంగా న్యాయం జరుగుతుందని, ప్రభుత్వ వ్యవస్థపై ప్రజల నమ్మకం పెరుగుతుందని తెలిపారు. కాబట్టి ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# బీపీ మండల్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**- బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్**

నేటి ప్రస్థానం, హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ల పితామహుడు, బీహార్ మాజీ ముఖ్యమంత్రి బీపీ మండల్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ తెలిపారు. హైదరాబాదులో బీపీ మండల్ వర్ధంతిని ఆదివారం ఆయన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై మండల్ అలుపెరగని పోరాటం చేశారని తెలిపారు. నిస్వార్థంగా బీసీల కోసం పనిచేశారని, ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా తలొగ్గలేదని తెలిపారు. ఆయన స్ఫూర్తితో బీసీలంతా సమైక్యంగా ముందుకు కదలాలని, తమ హక్కులను సాధించుకోవాలని సూచించారు. బీసీలకు కల్పించిన 42 శాతం రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు.

# మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలి

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్**

హైదరాబాద్, నేటి ప్రస్థానం: బీసీలను పట్టిపీడిస్తున్న పేదరికం, వెనుకబాటు తనం నుంచి వారిని బయటపడేసే ప్రయత్నంలో బీహార్ మాజీ ముఖ్యమంత్రి బీపీ మండల్ చేసిన కృషి మరువలేనిదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. బీసీ రిజర్వేషన్ల పితామహుడు 43వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం లింగంగౌడ్ మాట్లాడుతూ.. వెనుకబడిన తరగతుల కమిషన్‌కు బీపీ మండల్ అధ్యక్షత వహించారని, ఇది 1980లో తన నివేదికను సమర్పించిందని చెప్పారు. ఈ కమిషన్ సిఫార్సుల ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థలలో వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్ల అమలవుతున్నాయని అన్నారు. మండల్ సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కుల కోసం, ముఖ్యంగా ఓబీసీల కోసం గట్టిగా వాదించారని జాజుల తెలిపారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, జ్వాలా, ఊరిబండి శ్రీనివాస్ యాదవ్ ఎస్పీ నాయుడు, దోనేటి శేఖర్, నక్క నాగరాజు, వంశీ, సైదులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# అనాథాశ్రమానికి నిత్యావసరాల పంపిణీ

యాప్రాల్, సికింద్రాబాద్: సమాజంలో ప్రతీ ఒక్కరూ అనాథలకు, అనాథాశ్రమాలకు అండగా నిలవాలని మిస్ అండ్ మిసెస్ స్ట్రాంగ్ అండ్ బ్యూటిఫుల్ ఫౌండర్ కిరణ్మయి అలివేలు పిలుపునిచ్చారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ కింద పలు కార్యక్రమాలకు ఆమె శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా సికింద్రాబాద్‌లోని బ్లిస్ హౌస్ ఫర్ గర్ల్స్ అనాథాశ్రమాన్ని సందర్శించి వారికి నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఇటీవలే నిర్వహించిన మిస్ అండ్ మిసెస్ స్ట్రాంగ్ అండ్ బ్యూటిఫుల్ కాంటెస్ట్ లో పాల్గొన్న పార్టిసిపెంట్స్ తో పాటు ఇతన నిర్వాహకులతో కలిసి నిత్యావసర సరుకులు అందజేశారు. కార్పొరేట్ స్థాయి-ంలో ఉన్న తాము ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నట్టు కిరణ్మయి అలివేలు చెప్పారు. తమ అనాథాశ్రమాన్ని సందర్శించిన మిస్ అండ్ మిసెస్ స్ట్రాంగ్ అండ్ బ్యూటిఫుల్ ప్రతినిధులకు బ్లిస్ హౌస్ ఫర్ గర్ల్స్ అనాథాశ్రమం నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.



# భయపెడుతున్న గ్లోబల్ వార్మింగ్

సీజన్ల వారీగా ఉండాల్సిన ఉష్ణోగ్రతల కన్నాఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో విపరీతమైన మానసిక, శారీరకపరమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనంతటికి కారణం గ్లోబల్ వార్మింగ్. ఈ గ్లోబల్ వార్మింగ్‌ని హరితగృహ ప్రభావం (గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ ) అని కూడా పిలుస్తారు. ఈ గ్లోబల్ వార్మింగ్ ని భూమి వేడెక్కడం అని కూడా అంటారు. ఈ గ్లోబల్ వార్మింగ్ని కనుగొన్నది వాలెస్ బ్రోకర్



ఈ భూమి చుట్టూ ఉండే వాతావరణంలో ప్రధానంగా మూడు ఆవరణాలు ఉంటాయి. భూమికి దగ్గరగా ఉండే ట్రోపో ఆవరణంలో సగటున ఉండే వాయువుల గాఢత కార్బన్ డయాక్సైడ్, నైట్రస్ ఆక్సైడ్, సల్ఫర్ డై ఆక్సైడ్, క్లోరోఫ్లోరో కార్బన్‌లు, సల్ఫర్ హెక్సా క్లోరైడ్, మీథేన్ లాంటి వాయువులు ఉండవలసిన పరిమాణంలో ఉండకుండా వాతావరణంలో కలిగే విపరీతమైన వేడిమి కారణంగా వచ్చే నీటిఆవిరి వలన కూడా భూమి వేడెక్కుతుంది. దీనినే గ్లోబల్ వార్మింగ్ అంటారు.

భూమిపైన ఉండే సగటు ఉష్ణోగ్రత 15.4శీ. ఈ సగటు ఉష్ణోగ్రత కార్బన్ డయాక్సైడ్, నైట్రస్ ఆక్సైడ్, సల్ఫర్ డై ఆక్సైడ్ మొదలగు వివిధ రకాలైనటువంటి వాతావరణంలోని అనుఘటకాల నిష్పత్తులు, మిశ్రమాలు పెరిగినపుడు ఈ గ్లోబల్ వార్మింగ్‌కి కారణం అవుతుంది. ఈ గ్లోబల్ వార్మింగ్‌కి ప్రధాన కారణంగా అల్బిడోని చెబుతారు. అసలు అల్బిడో అంటే భూ వాతావరణంలో ఉండే వాయువులు సూర్యకిరణాల ద్వారా విడుదలయ్యే ఉష్ణశక్తి కారణంగా వాతావరణంలోని వాయువులు, వివిధ రకాల అనుఘటకాల శాతాలు పెరుగుతూ ఉంటే భూమిపై ప్రసరించిన ఉష్ణశక్తి తిరిగి వాతావరణంలోనికి వెళుతుంది. ఇటువంటి సందర్భాన్ని అల్బిడో అంటారు. ఈ అల్బిడో అనేది సాధారణమైనటువంటి పరిస్థితుల్లో 0.31 లేదా 31శాతంగా ఉంటే, ఎడారి ప్రాంతాలలో అల్బిడో 0.4 లేదా 40 శాతంగా ఉంటుంది. ఇలా ఈ అల్బిడో ఏర్పడటానికి ప్రధానమైన కారణం ఉష్ణవికిరణాలు. ఈ అల్బిడో ఎప్పుడైనా 0–1 స్కేలు ద్వారా మాత్రమే కొలుస్తారు. అసలు వాతావరణంలో ప్రధానంగా అత్యధికంగా కార్బన్ డయాక్సైడ్ గ్లోబల్ వార్మింగ్‌కి కారణం అవుతోంది. ఈ కార్బన్ డయాక్సైడ్ వాహనాల ద్వారా వెలువడే ప్రధాన ఉత్పన్నం కార్బన్ మోనాక్సైడ్. ఈ కార్బన్ మోనాక్సైడ్ అనేది వాతావరణంలో ఉండే ఉష్ణోగ్రతల ఫలితంగా రాత్రి సమయాలలో నిష్కాంతి చర్యల ఫలితంగా ఈ కార్బన్ మోనాక్సైడ్ కార్బన్ డై ఆక్సైడ్‌గా మారుతుంది. ఈ కార్బన్ డయాక్సైడ్ అనేది భూమి వాతావరణంలో ఎక్కువ మోతాదులో పెరుగుతూ ఉంది.

1. ఇలా ఏర్పడిన కార్బన్ డయాక్సైడ్‌ను నిర్మూలించడానికి చేసేటటువంటి ప్రక్రియను కార్బన్ సింక్ అంటారు. ఈ కార్బన్ సింక్ ప్రక్రియకు ప్రధానంగా అడవుల పెంపకం ఉపయోగపడుతుంది. ఈ అడవులు వాతావరణంలో విడుదలైన కార్బన్ డయాక్సైడ్‌ను శోషించుకుంటాయి.
2. వాతావరణంలో విడుదలైన కార్బన్‌ను ట్రేడింగ్ చేయడం. భూమి మీద విస్తరించి ఉన్న కార్బన్ డయాక్సైడ్ పరిశీలన కోసం జపాన్ పంపిన శాటిలైట్ పేరు "ఇబూకి".



వ్యాసకర్త: గాయత్రి

## కార్బన్ డయాక్సైడ్ పెరుగుదలకు ప్రధాన కారణం

### 1. శిలాజ ఇంధన వనరులు

గ్రీన్ హౌస్ బుల్లెటిన్ ఇండెక్స్ నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ హౌస్ ఉద్గారాలు అనేవి భారీ స్థాయిలో పెరుగుతున్నాయి. ఈ నివేదిక ప్రకారం కార్బన్ డయాక్సైడ్ శాతం 1750వ సంవత్సరంలో 280 పీపీఎం (పార్ట్స్ పర్ మిలియన్)గా ఉంది. 2018లో 407.8 పీపీఎంగా ఉన్నాయి. ఈ కార్బన్ డయాక్సైడ్ వలన 71 శాతం గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ జరుగుతోంది. థర్మల్ విద్యుత్ ఉత్పత్తిలో కూడా గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ జరుగుతుంది.

- **మీథేన్ :** ఈ మీథేన్ వలన 21 శాతం గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ అవుతుంది
- మీథేన్ మరొక పేరు మార్ష్ గ్యాస్
- ఈ మీథేన్ గ్యాస్ అనేది నేచురల్ గ్యాస్ ఉత్పన్నం. పంట పొలాలు, రిజర్వాయర్లు మొదలగు ప్రాకృతిక కారణాల వల్ల కూడా మీథేన్ విడుదలవుతుంది.
- **నైట్రస్ ఆక్సైడ్ :** దీనిని లాఫింగ్ గ్యాస్ అని కూడా అంటారు. ఈవాయువు కూడా గ్రీన్ హౌస్ ఎఫెక్ట్‌కు కారణం.
- **క్లోరోఫ్లోరో కార్బన్లు :-** కూలింగ్‌కు ఉపయోగించే వివిధ రకాలైన ప్రక్రియల ద్వారా క్లోరోఫ్లోరో కార్బన్లు వాతావరణంలోనికి విడుదల అవుతాయి.
- **సల్ఫర్ హెక్సా క్లోరైడ్ :-** ఇది ఉరుములు, మెరుపుల నుండి, రెండు మేఘాలు ఢీకొన్నప్పుడు వచ్చే స్పార్క్ వలన సల్ఫర్ హెక్సా క్లోరైడ్ అనే వాయువు, కార్బన్ డయాక్సైడ్, నైట్రస్ ఆక్సైడ్, కూడా విడుదలవుతాయి. ఇంకా పరిశ్రమల నుంచి, ప్రాకృతికంగా కూడా విడుదల అవుతాయి.

### 2. సాధారణ వాయువులు

- భూగోళం వేడెక్కడానికి ప్రధానంగా ఉపయోగపడే అనుఘటకం అంటే నీటి ఆవిరి. ఈ నీటి ఆవిరి వాతావరణంలోని నీటి ఆవిరిలోని ప్రతి ఒక్క బొట్టు భూగోళం మీద పడినప్పుడు ఒక రకమైన వేడిని విడుదల చేస్తుంది. ఇది కూడా గ్లోబల్ వార్మింగ్‌కి కారణం అవుతుంది.
- భారతదేశంలో గల హిమాలయాలు భూతాపం వల్ల రోజు రోజుకు కరిగిపోతున్నాయి. దాని వలన భూ ఉపరితలం తగ్గిపోతుంది. దానివలన ఊర్లు, పట్టణాలు కనుమరుగయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.
- భూతాపం కారణంగా కొన్ని జీవరాశులు, జంతు జాలాలు అంతరించిపోయే ప్రమాదం ఉంది.
- గ్లోబల్ వార్మింగ్ వలన సూర్య కిరణాలు నేరుగా మానవుల మీద ప్రసరించడం వలన కొన్ని రకాల వ్యాధులు, చర్మ సమస్యలు, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువ.
- భూగోళం వేడెక్కడం వలన, వర్షాలు కురవకపోవడం వలన కరువు కాటకాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవలసి ఉంటుంది.
- వర్షాలు తగ్గడం వలన భూతాపం పెరిగి భూగర్భ జలాలు తగ్గే ప్రమాదం కూడా ఉంది. దీనివలన భూమి లోపల వేడి పెరిగి అకాల వర్షాలు, భూకంపాలు మొదలైన ప్రకృతి వైపరీత్యాలు సంభవించే అవకాశాలు ఉన్నాయి.



## నిర్మూలన మార్గాలు :

- ప్రభుత్వం దీనిని ఒక బాధ్యతగా తీసుకొని పరిశ్రమల ద్వారా సంభవించే కార్బన్ ఉత్పన్నాలు తగ్గించడం లేదా వాటి ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించాలి.
- వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని సాధ్యమైనంత వరకు తగ్గుముఖం చేయాలి. అత్యవసర సమయాలలో ఎక్కువగా ప్రభుత్వ వాహనాలను వినియోగించాలి.
- ఎక్కువగా చెట్లను పెంచాలి. అడవులను నాశనం చేయకూడదు.
- థర్మల్ విద్యుత్ వాడకాన్ని తగ్గించి సోలార్ విద్యుత్ వాడకాన్ని ఎక్కువగా పెంచాలి.
- టెక్నాలజీ కారణంగా మొబైల్స్ ద్వారా రోజు రోజుకు రేడియేషన్ ప్రభావం పెరుగుతుంది. దీనిని సాధ్యమైనంతవరకు నిర్మూలించాలి.



నేటి ప్రస్థానం
తెలుగు దిన పత్రిక
APTEL/2013/54506
హైదరాబాద్
హైదరాబాద్
సోమవారం
09.04.2025


# నేను ఎవర్నీ అడుక్కోను..



## మంత్రి పదవి నాకు కిరీటం కాదు.. అదో బాధ్యత

## కమిట్మెంట్ ఉన్న వ్యక్తులే మంత్రి పదవులకు అర్హులు

## మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి

## చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారోత్సవంలో ఆసక్తికర వ్యాఖ్యలు

నేటి ప్రస్థానం, యాదాద్రి భువనగిరి జిల్లా: నాకు మంత్రి పదవి అలంకారం కాదు.. ఓ బాధ్యత అని ఇది గుర్తెరిగి ప్రజలకు మంచి పనులు చేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి పాల్గొని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తంగడిపల్లికి చెందిన ఉబ్బు వెంకటయ్య చేత ప్రమాణం చేయించి.. పదవీ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడారు. ఎన్నికల అప్పుడు మంత్రి ఇస్తానని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఆ తర్వాత భువనగిరి ఎంపీ సీటు గెలిపిస్తే మంత్రి చేస్తామని మరోసారి హామీ ఇచ్చారు. మంత్రి పదవి ఇస్తే తాను బాధ్యతగా వ్యవరిస్తానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రతిసారీ మంత్రి పదవి కావాలని అడగడం బాధేస్తుందన్నారు. ఒకాయన అంటాడు ఒక ఇంట్లో ఇద్దరి మంత్రి పదవులు ఇస్తామని, దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రికెట్లో యూసుఫ్ పఠాన్, ఇర్ఫాన్ పఠాన్ అన్నదమ్ములు ప్రాతినిధ్యం వహిస్తే లేనిదే మంత్రి పదవులు ఇద్దరికి ఇస్తే తప్పా అని అన్నారు. మంత్రి పదవి అనేది అడుక్కుంటే వచ్చేది కాదని.. అది కెపాసిటీని బట్టి వస్తుందన్నారు. 30 ఏండ్లు మంత్రి పదవి అనుభవించిన జానారెడ్డికి ఈ రోజు రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు మంత్రి పదవులు ఇవ్వాలని ఇప్పుడు గుర్తుకు రావడం విడ్డూరంగా ఉందన్నారు. హైదరాబాద్, మహబూబ్ నగర్, మెదక్ లాంటి జిల్లాల్లో మంత్రులకు ఇన్చార్జి బాధ్యతలు ఇచ్చినా ఎంపీలు గెలువలేదని.. భువనగిరిలో ఎంపీని గెలిపించానన్నారు. కేసీఆర్‌ను గద్దె దింపాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి ఆ లక్ష్యాన్ని నెరవేర్చుకున్నా. అది నా కమిట్మెంట్ అన్నారు.

నా మంత్రి పదవి విషయంలో కొందరు దుర్మార్గులు జానారెడ్డి లాంటి వారు ధృతరాష్ట్ర పాత్ర పోషిస్తున్నారని.. రాజగోపాల్‌రెడ్డి అంటే గల్లా ఎగరేసుకొని ఉంటాడే తప్పా అడుక్కునే పోజిషన్ ఉండదని స్పష్టం చేశారు. మునుగోడు నియోజకవర్గంలో ప్రతి ఎకరానికి నీరు అందించే బాధ్యత రాజగోపాల్ రెడ్డిదే. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్నబియ్యం పథకం చరిత్రలో నిలిచిపోవడం ఖాయమన్నారు.

### రాజగోపాల్ రెడ్డికి రాష్ట్రమంతా అభిమానులున్నారు..

– భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

ఉమ్మడి నల్లగొండ జిల్లా మీద కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి పూర్తి పట్టు ఉంది. ప్రజల్లో, అభిమానుల్లో రాజగోపాల్ రెడ్డి స్థానం ఎప్పటికీ సుస్థిరంగా ఉంటుంది. చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్‌ను దళితులకు కట్టబెట్టి రాజగోపాల్‌రెడ్డి సామాజిక సమానత్వాన్ని చాటు కున్నాడు. ఎన్నటికీ సాధ్యం కానీ బీసీ రిజర్వేషన్, ఎస్సీ రిజర్వేషన్‌లను సాధ్యం చేసిన ఘనత ఈ ప్రభుత్వానిది. రాజగోపాల్ రెడ్డికి జిల్లాలో కాదు రాష్ట్రమంతా అభిమానులు ఉన్నారు. రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్‌లోకి వస్తే ప్రభుత్వం ఏర్పడుతుందన్న నమ్మకంతో ప్రజలు అప్పుడు భావించారు.

### రాజగోపాల్‌రెడ్డి కోసం ఎక్కడంటే అక్కడ సంతకం చేస్తా: ఎమ్మెల్యే వేముల వీరేశం



ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వడానికి మేమంతా సిద్ధంగా ఉన్నాం.. ఎక్కడ సంతకం చేయమన్నా చేస్తామని. రాజకీయాల్లో ఒక భిన్నమైన సేవా దృక్పథం ఉన్న ఏకైక వ్యక్తి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని కొనియాడారు. రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే పార్టీ, ప్రభుత్వం మరింత బలపడుతుందని భావిస్తున్నా. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలపై విజన్, సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి రాజగోపాల్ రెడ్డి.

### నన్ను గెలిపించింది కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డే..



కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం వచ్చిన ప్రభుత్వం. ప్రజలకు మంచి చేయాలనే ఆలోచనతోనే ముందుకెళ్తుంది. ప్రతిపక్షాలు ప్రభుత్వ పథకాలపై చేస్తున్న రాద్ధాంతాన్ని రాష్ట్ర ప్రజలు తిప్పికొట్టాలి. కేసీఆర్ 7లక్షల కోట్లు అప్పు చేసి పారిపోయిండు. చౌటుప్పల్ మండలంలో పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తా. చామల కిరణ్ కుమార్ రెడ్డి అనే నేను పెద్ద పాపులర్ పర్సన్ కాదు, పార్టీలో కింది స్థాయి నుంచి కష్టపడితే పార్టీ నాకు టికెట్ ఇస్తే నా గెలుపు బాధ్యతను భుజాన వేసుకొన్న వ్యక్తి రాజగోపాల్ రెడ్డి. ఎంపీగా గెలిపిస్తే రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చిన మాట వాస్తవమే. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి క్రియాశీలక పాత్ర రాజగోపాల్ రెడ్డిది. 2014 ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లీడర్లను ఆర్థికంగా ఆదుకున్న వ్యక్తి రాజగోపాల్ రెడ్డి. ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రాజగోపాల్ రెడ్డి అభిమానించే ఎమ్మెల్యేలు సైతం రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి ఇవ్వాలని ముందుకు రావాలి.

-భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



## ఉప్పల్‌కు నిధులివ్వండి..

### - సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన పరమేశ్వర్‌రెడ్డి

హైదరాబాద్, నేటి ప్రస్థానం: ఉప్పల్ నియోజకవవర్గ అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి కోరారు. ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఆయన నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, వాటికి కావాల్సిన నిధులపై వినతి పత్రం అందచేశారు. నియోజకవర్గంలోని చెరువుల అభివృద్ధి, సుందరీకరణ చేపట్టాలని కోరారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పర్చాలన్నారు. అవసరమైన కాలనీలలో సీసీ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. రాజీవ్ యవ వికాసం పథకం కింద అర్హులైన యువతకు అవకాశం కల్పించి స్వయం ఉపాధి రంగాలలో రాణించేలా ప్రోత్సాహించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి పరమేశ్వర్‌రెడ్డికి సూచించారు. సన్నబియ్యం పథకానికి ప్రజల్లో మంచి స్పందన లభిస్తుందని ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డికి వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.



## హామీలు నెరవేర్చే వరకు కాంగ్రెస్‌ను వదలం

హైదరాబాద్, నేటి ప్రస్థానం: రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ తెలిపారు. ఆదివారం తుంగతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ పోస్టర్‌ను ఆష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ మాట్లాడుతూ బీఆర్ ఎస్ పదేండ్ల పాలన ప్రజా సంక్షేమమే పరమావధిగా సాగిందన్నారు. బూటకపు హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పాలనలో విఫలమైందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. 25 ఏండ్ల గులాబీ పండుగను విజయవంతం చేయాలని కోరారు.



### హయత్‌నగర్‌లో అంబేద్కర్ విగ్రహ శుద్ధి కార్యక్రమం..

హైదరాబాద్, నేటి ప్రస్థానం: రాష్ట్ర బీజేపీ పిలుపు మేరకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా హయత్‌నగర్ డివిజన్‌లో అంబేద్కర్ విగ్రహ శుద్ధి కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. హయత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు గంగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా.. ముఖ్య అతిధులుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్ బండారి భాస్కర్, హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఎస్సీమోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేశ్, సంఘీ అశోక్, గోవిందా చారి, వస్పర్ వెంకటేశ్, సరికొండ సురేశ్, బీజేవైఎం డివిజన్ అధ్యక్షుడు ఎర్ర ప్రేమ్, బాలు నాయక్, ఎర్ర శ్రీనివాస్, ఈటముని నరసింహ, ఎర్ర శ్రీకాంత్, నాని, భరత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటిపన్నుల పేర వేధిస్తే ఊరుకోను

### హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

వనస్థలిపురం, నేటి ప్రస్థానం: ఇంటి పన్నుల పేర సుభద్రకాలనీ వాసులకు ఇబ్బందులు కలిగిస్తే ఊరుకోబోనని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి హెచ్చరించారు. ఇంటి పన్నుల పేర జీహెచ్‌ఎంసీ అధికారులు వేధిస్తున్నారని కాలనీవాసులు కార్పొరేటర్‌కు తెలియజేయడంతో ఆదివారం ఆయన సమావేశమయ్యారు. హౌస్ టాక్స్ ఇన్‌స్పెక్టర్ జానయ్యతో పాటు ఇతర అధికారులను కాలనీకి పిలిపించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి మాట్లాడుతూ ఇంటి పన్నుల వసూలు పేర కాలనీవాసులను ఇబ్బందులకు గురి చేయవద్దన్నారు. పన్నుస్లాబ్‌తో పాటు వసూలు చేస్తున్న విధానాన్ని కాలనీవాసులకు వివరించాలని ఆదేశించారు. గతంలో ఇంటి పన్నులు కట్టినా కట్టలేదని కాలనీవాసులను అధికారులు వేధింపులకు గురిచేసిన విషయం తన దృష్టికి వచ్చిందని.. అలా చేస్తే సహించబోనన్నారు. ఏ అధికారి వేధించినా తనకు ఫోన్ చేయాలని కాలనీవాసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సుభద్ర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మణస్వామి, జనరల్ సెక్రెటరీ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షుడు ఐ.రాఘవేంద్ర, ట్రెజరర్ ఫణి, ఇతర కాలనీ వాసులు పాల్గొన్నారు.



## రైతును రాజు చేయడమే లక్ష్యం..

హైదరాబాద్, నేటి ప్రస్థానం: రైతును రాజు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం కాజీపేట దర్గా పీఏసీఎస్ టేకులగూడెంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని ప్రారంభించిన వారు మాట్లాడుతూ దళారులు రైతులను మోసం చేస్తే ఊరుకునేది లేదన్నారు. తూకాల్లో తేడాలు, తక్కువ ధరకు వడ్లు కొన్న రైస్ మిల్లులను సైతం సీజ్ చేస్తామన్నారు. ఈ ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం రూ.500ల బోనస్ ఇస్తుందని.. దీన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్రాల వద్ద కాంగ్రెస్ నేతలు ఉండి రైతులకు అండగా నిలువాలన్నాని పిలుపునిచ్చారు.



## శంకరపట్నంలో ఆజాదీ సత్యాగ్రహ దీక్ష

హైదరాబాద్, నేటి ప్రస్థానం: శంకరపట్నం మండల కేంద్రంలో బీసీ ఆజాద్ ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి బొంగోని అభిలాష్ గౌడ్ ఆధ్వర్యంలో మండల బీసీ నేతలు ఆజాదీ సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. దేశవ్యాప్త కులగణన చేపట్టాలని.. తెలంగాణ బీసీ బిల్లును తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని ఆజాదీ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో పదిహేను రోజులుగా ఢిల్లీలో చేస్తున్న పోరాటానికి, 13 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న బత్తుల సిద్దేశ్వర పటేల్‌కు సంఘీభావంగా శంకరపట్నంలో ఆదివారం సత్యాగ్రహ దీక్ష చేపట్టారు.



'వనజీవి' రామయ్య మృతికి పార్లమెంట్ హడ్ హక్ కమిటీ కన్వీనర్ డాక్టర్ రామనాథం సంతాపం తెలిపారు.రామయ్య పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.



వనజీవి రామయ్య అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు, దళిత రత్న అవార్డు గ్రహీత లంక వెంకటేశ్వర్లు